# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారం, డిసెంబర్ 1, 2011

13 వ శా. స. VIII సమావేశం, వాల్యూం -- VII నంబరు -- 1

శక సంవత్సరం – 1933, అగ్రహాయణ్ –10

## THURSDAY, THE 1st DECEMBER, 2011

**13 L.A. VIII SESSION, VOL— VII No. - 1**

**10 - Agrahayan , 1933 - S.E.**

#


శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సూరజ్ బహదూర్<br>శ్రీ కె. రాజ్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రామ నరసింహం |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(8వ సమావేశం : మొదటి రోజు)**

**గురువారం, డిసెంబర్ 1, 2011**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

----------

# విషయ సూచిక

1. సంతాప ప్రతిపాదన
గౌరవ సభ్యులు శ్రీ యస్. రాజేశ్వరరెడ్డి గారి మృతి పట్ల

---------

ఉ.9.00

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## గురువారం, డిసెంబరు 01, 2011

***

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

( సభ్యులందరూ లేచి నిలబడి జాతీయ గీతం ఆలపించారు.)

***

## సంతాప ప్రతిపాదన

## గౌరవ సభ్యులు శ్రీ యస్. రాజేశ్వరరెడ్డి గారి మృతి పట్ల

మిస్టర్ స్పీకర్: గౌరవ సభ్యులు శ్రీ యస్. రాజేశ్వరరెడ్డి గారి మృతి పట్ల గౌరవ ముఖ్యమంత్రి గారు సంతాప ప్రతిపాదన ....

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి. ' సభలో అవిశ్వాస తీర్మానాన్ని అనుమతించాలి' , 'అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టాలి ' అని రాసి వున్న పేపర్ బ్యానర్స్‌ను సభలో ప్రదర్శిస్తూ , పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ గౌరవ సభాపతితో వాగ్వాదానికి దిగారు.)

This is very unfortunate. దయచేసి సభా మర్యాదలు కాపాడండి. This is not correct. మన శాసన సభ్యుని మృతి పట్ల మనం సంతాపం తెలుపుకోవాలి. మీరు ఈ విధంగా చేయడం very very unfortunate. You are all senior members. Please, go back. This is very unfortunate. మన సభా సాంప్రదాయాలను దయచేసి కాపాడండి. దయచేసి కాపాడండి.

(పోడియం దగ్గర వున్న టిడిపి సభ్యులు – ' అవిశ్వాస తీర్మానాన్ని అనుమతించాలి ' అంటూ సభలో గట్టిగా నినాదాలు చేయసాగారు.)

This is very unfortunate. మీరు చాలా పొరపాటు చేస్తున్నారు. మనమంతా సభలో హుందాగా నడుచుకోవాలి. మన గౌరవ సభ్యుని మృతి పట్ల సంతాపం తెలియజేయడానికి అవకాశం కల్పించకుంటే ఎలా? This is not correct. Please, go back to your seats.

(ఈ దశలో టిఆర్‌యస్ పార్టీకి చెందిన సభ్యులు వెల్‌లోకి వచ్చి – తెలంగాణా కోసం ఉద్యమిస్తే మాకు జైళ్లా, మీకు పదవులా అని రాసి వున్న పేపర్ బ్యానర్స్‌ను సభలో ప్రదర్శిస్తూ పెద్దగా నినాదాలు చేశారు. . డాక్టర్ చెరుకూరి సుధాకర్‌ను వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేయసాగారు. )

It is very very unfortunate. చాలా పొరపాటు చేస్తున్నారు మీరు. గౌరవ సభ్యుని మృతి పట్ల సంతాపం తెలపడానికి కూడా అవకాశం ఇవ్వకపోవడమన్నది it is very unfortunate. మృతి చెందిన సభ్యుని పట్ల మీకు గౌరవం లేదా? ఈ విధంగానేనా మీరు ప్రవర్తించేది? దయచేసి వెళ్లి కూర్చోండి, అది పద్ధతి కాదు. దయచేసి కూర్చోండి. Don't do that. It is a Condolence Motion for our sitting Member. Please, don't disturb the House. మీరు దయచేసి సభా మర్యాదను కాపాడండి. (Addressing the Floor Leaders) Please, call them back.

(పోడియం దగ్గర వున్న టిడిపి సభ్యులు – 'అవిశ్వాస తీర్మానాన్ని అనుమతించాలి, అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టాలి' .. అంటూ పదేపదే నినాదాలు చేయసాగారు.)

చాలా దురదృష్టకరం, మృతి చెందిన మన సభ్యుని పట్ల సంతాపం తెలిపి గౌరవించాలే గానీ మీరు ఈ విధంగా చేస్తారని అనుకోలేదు. It is not correct. Please, call them back. Unprecedented.. It is unfortunate that you are doing this way. చాలా పొరపాటు చేస్తున్నారు మీరు. సంతాప ప్రతిపాదన పెట్టుకుని, మన గౌరవ సభ్యుని మృతి పట్ల సంతాపం తెలుపకపోతే ఎలా? It is most unfortunate. It is extremely unfortunate. చాలా పొరపాటు చేస్తున్నారు మీరు. Please, call them back. House is adjourned for ten minutes.

(The House then adjourned at 9.05 a.m. for ten minutes.)

ఉ.10.20

(విరామానంతరం సభ ఉ.10.25 గంటలకు తిరిగి ప్రారంభమైంది.)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

(టిడిపికి చెందిన గౌరవ సభ్యులు పోడియం వద్దకు వచ్చి అవిశ్వాస తీర్మానాన్ని వెంటనే అనుమతించాలి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్ః సంతాప తీర్మానం ప్రవేశపెట్టేటప్పుడు సహచర శాసన సభ్యుని గౌరవించకపోతే, ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తపరచకపోతే ఈ సభ ఎందుకు చెప్పండి? మీరు చేసేది చాలా పొరపాటు. దయచేసి కూర్చోండి.

(టిడిపికి చెందిన సభ్యులు 'అవిశ్వాస తీర్మానాన్ని వెంటనే అనుమతించాలి' అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ డి.శ్రీధర్‌బాబు (శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి)ః అధ్యక్షా, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సభ్యులను కోరుతున్నాను. ఈ సాంప్రదాయం మంచిది కాదని వెనుకబడిన తెలంగాణా జిల్లాకు సంబంధించిన ఒక గౌరవ సభ్యుడు చనిపోతే వారికి నివాళులు అర్పించాలని, వారి సంతాప తీర్మానంపై, ఆ ప్రజల గురించి ..........

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః అలా మాట్లాడవద్దు. పద్ధతి ప్రకారం కార్యక్రమాలు చేసుకుందాము. Please don't do that. కనీస మర్యాద లేకపోతే ఎలా? సహచర శాసనసభ్యుని మృతి పట్ల ఏ మాత్రం గౌరవం లేకుండా, సంతాపం వ్యక్తపరచక పోతే పార్లమెంటరీ వ్యవస్థను మనం కించపరిచినట్లు అవుతుంది. దయచేసి అలా చేయవద్దు.

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు.)

శ్రీ డి. శ్రీధర్‌బాబుః అధ్యక్షా, మన మధ్యలో మొన్నటి వరకు ఉన్న గౌరవ సభ్యుడిని గౌరవించక పోతే ఎలా? సంతాప తీర్మానం ద్వారా వారి జిల్లాకు సంబంధించిన ప్రజలకు సేవ చేసిన వ్యక్తి గురించి రెండు మాటలు చెప్పుకొని, ఆ ప్రజలతో ఎన్నుకోబడ్డ శాసన సభ్యుడిని స్మరించుకోవలసిన అవసరం, సాంప్రదాయం ఈ చట్ట సభలు వచ్చినప్పటి నుండి ఉన్నాయి. గౌరవ ప్రతిపక్ష నాయకులు కూడా అధికారంలో ఉన్నప్పుడు

ఇదే విధానం కొనసాగింది. ఈ రోజు మన సహచర శాసన సభ్యుని మృతికి సంతాపం తెలిపే ఈ విధానం కించపరిచే విధంగా ఉంది. ఇది అనైతికం. ఈ రోజు మన సభకు సంబంధించిన శాసన సభ్యుడు, మా పార్టీ కాదు, ఇండిపెండెంట్‌గా గెలిచిన శాసన సభ్యునికి నివాళులు అర్పించవలసిన అవసరం, బాధ్యత మనపైన ఉంది. తెలంగాణా జిల్లాలోని మారుమూల ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న గౌరవ శాసన సభ్యుడు మరణిస్తే ఈ విధంగా చేయడం మంచి సాంప్రదాయం కాదు. ప్రతిపక్ష నాయకులను, వారి సభ్యులను ఇప్పటికైనా మేము కోరుతున్నాము. ఈ రోజు మన మధ్యలో లేని ఆ గౌరవ సభ్యుని గురించి రెండు మాటలు చెప్పుకొని ఆ ప్రజలకు చేసిన సేవల గురించి స్మరించుకోవలసిన బాధ్యత మనకు ఉంది.

ఉ.10-30

ఈ విధమైన ప్రిసిడెంట్ ఎక్కడా లేదు. పార్లమెంట్‌లో అత్యవసర చర్చలు అవసరమైనపుడు ఈ విధమైన సంప్రదాయాలను వారెపుడూ కూడా నెలకొల్పలేదు. మన అసెంబ్లీ చరిత్రలో ఇలా ప్రవర్తించడం చాలా సిగ్గు చేటు. వీరి ప్రవర్తన నల్ల మచ్చగా నిలిచిపోయే ప్రమాదం ఉంది. దయచేసి సహకరించమని మీద్వారా వారిని కోరుతున్నాను. ఇంతకు ముందు మన మధ్యలో ఉన్న సభ్యుడు ఇపుడు మన మధ్యలో లేనపుడు వారికి సంతాపం తెలిపే సందర్భంలో ఈ విధంగా ప్రవర్తించడం బాగా లేదు. మీ అందరికీ సభా సంప్రదాయాలు తెలుసు. సభలో చాలా మంది సీనియర్ నాయకులు ఉన్నారు. ఈ రోజు అందరూ కూడా సహకరించాల్సిన అవసరముంది. సభా విలువల గురించి, సభా సంప్రదాయాల గురించి, సభ గౌరవం గురించి ఆలోచించాల్సిన అవసరముంది.

(అంతరాయం)

మనల్ని మనం కించపరిచే విధంగా చేస్తున్నాం. మీ నడవడిక మచ్చగా మిగిలిపోయే పరిస్థితి వచ్చింది.

MR.SPEAKER: This is un-precedent and unfortunate. మీకెంత చెప్పినా కూడా అర్థం కావడంలేదు. అటువంటి పొరపాటు దయచేసి చేయకండి. Please do not do that. Please go back. గౌరవ ముఖ్యమంత్రి గారు రాజేశ్వర్ రెడ్డి గారి మృతి పట్ల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెడతారు.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి (ముఖ్యమంత్రి): ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభ్యులు శ్రీ ఎన్.రాజేశ్వర్ రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్రంగా సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ సభ్యులుగా ఎన్నికైన రాజేశ్వర్ రెడ్డి గారు మొన్నటి వరకు మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధి కోసం చాలా చురుగ్గా పాల్గొనడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు మనమందరం కూడా ప్రగాఢ సంతాపం తెలియజేయాల్సిన అవసరం కచ్చితంగా ఉంది.

(అంతరాయం)

ఈ ప్రవర్తన అనేది సిగ్గుతో తలవంచుకోవాల్సిన అవసరముంది. మన సభ లోని ఒక సభ్యుడు చనిపోయినపుడు ఈ విధంగా ప్రవర్తిస్తున్నారంటే మానవత్వానికే అవమానం. ఈ సభకు ఇటువంటి దుర్దినం రాకూడదని కోరుకుంటున్నాను. ఈ సభలో పెద్ద పెద్ద నాయకులు, సీనియర్ శాసన సభ్యులు ఉన్నారు.

(అంతరాయం)

ఇలా ప్రవర్తించడం మనల్ని మనం తగ్గించుకోవడం. ఏమిటిది? ఈ విధమైన ప్రవర్తనతో దేనికి దారి తీస్తున్నారు? మనకు సంప్రదాయాలు లేవా? మనకు మంచి, మానవత్వం వద్దా? ఈ విధంగా ప్రవర్తించడాన్ని చాలా తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇటువంటి ప్రవర్తన ప్రజలు అసహ్యించుకుంటున్నారని స్పష్టంగా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: ఈ సభ దేనికి ఉంది? సభలోని సభ్యుడు మరణిస్తే మనం మన సభలో సంతాపం తెలపలేమా? ఇదేనా మన ప్రవర్తన? మీరు కూర్చోండి. Please sit down. It is not fair. మీరు కూర్చోండి. మీకు అవకాశం ఇస్తానన్నాను కదా!

(అంతరాయం)

You cannot dictate like this. Please go back to your seats. He should speak on condolence motion. ప్రతిపక్ష నాయకులు గారు సంతాప తీర్మానంపై మాట్లాడక పోతే ఎలా?

(అంతరాయం)

Please resume your seats. Chief Minister garu, Would you like to conclude on the Condolence Motion?

(అంతరాయం)

May I request all the Hon'ble Members please maintain decorum. This is condolence motion. Now, Chandrababu Naidu garu.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ సీట్లకు తిరిగి వెళ్లారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం): అధ్యక్షా, ఏదైనా ఒక ఇష్యూ వచ్చినపుడు, అది సంతాప తీర్మానం గానీ, మరొక సమస్య గానీ ఆ అంశానికే పరిమితం కావాలి. ఇపుడు ముఖ్యమంత్రి గారు సంతాప తీర్మానానికే పరిమితం కాలేదు. కాలేనపుడు, ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందని కూడా చూడాల్సిన అవసరం, బాధ్యత మా పైన ఉంది. ఆ విషయంలో ..........

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారూ, ఒక్క నిమిషం. I think it is time for us to rise above party lines and above all issues to condone the death of Hon'ble sitting Member. సహచర శాసన సభ్యుల మృతి పట్ల సంతాపం వ్యక్తపరచాల్సిన బాధ్యత మనలో ప్రతి ఒక్కరికి ఉంది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మేం కూడా ప్రిపేర్డ్‌గా ఉన్నాం. సభా సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మీ మీద, ముఖ్యమంత్రి గారి మీద ఉంది. సభా సంప్రదాయాలను కాపాడాలన్నప్పుడు మేం కూడా మీ మీద వత్తిడి తేవడం కోసం కొన్ని ప్రయత్నాలు చేస్తాం. మేం ఈ సభలో ఏమి అడిగాం? అవిశ్వాస తీర్మానం ఇచ్చాం కాబట్టి ఎక్నాలెడ్జ్ చేయాలన్నాం. అది కూడా చేయలేకపోయారు. గత సమావేశాలలో కూడా అదే విషయంలో ఏమి జరిగింది? అప్పుడు కూడా ఇదే మాదిరిగా అవిశ్వాస తీర్మానం ఇస్తామని చెప్పిన తర్వాత కూడా మీరు నిరవధికంగా వాయిదా వేసి వెళ్లిపోయిన పరిస్థితి వచ్చింది. అవన్నీ దృష్టిలో పెట్టుకొని మొన్న చెప్పాం, నిన్న బీఏసిలో చెప్పాం, ఈ రోజు ఉదయం కూడా చెప్పాం.

మిస్టర్ స్పీకర్: మనకున్న ఎస్టాబ్లిష్డ్ ప్రొసీజర్స్, కన్వెన్షన్స్‌ను దయచేసి పాటించాలి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: మీకెంత అనుభవం ఉందో మాకు అంతకన్నా ఎక్కువ అనుభవముంది. దానిని కాదనలేరు. అది గుర్తు పెట్టుకోండి. ఈ సభను నడపాల్సిన బాధ్యత మాకు కూడా ఉంది.

మిస్టర్ స్పీకర్: ఈ సభ అంటే గౌరవం కూడా ఉండాలి. అపుడే we should feel proud of this House.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: మేం కూడా అదే చెబుతున్నాం. ఈ సభను విశ్వాసంలోకి తీసుకోవాల్సిన బాధ్యత మీ మీద, సహకరించాల్సిన బాధ్యత మా మీద ఉంది. ఇలాంటి కండోలెన్స్ మోషన్ వచ్చినపుడు సభా సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మీ మీద కూడా ఉంది. ఎపుడైతే సభా సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యతను మీరు కాపాడలేకపోయారో, మీ మీద వత్తిడి తీసుకురావడానికి మేం ప్రయత్నం చేశాం తప్ప ఇంకొకటి కాదని చాలా స్పష్టంగా చెబుతున్నాను. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, మానవత్వం లేదని పెద్ద పెద్ద మాటలు మాట్లాడారు. మానవత్వం ఎవరికి లేదో మాట్లాడితే తెలుస్తుంది. చర్చించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. అంతే గానీ, ఆయనకే మానవత్వం ఉన్నట్లు, ఇక్కడ ఎవరికీ మానవత్వం లేనట్లు, సభా సంప్రదాయాలు వారికే తెలిసినట్లు, మాకు తెలియనట్లు మాట్లాడడం మంచిది కాదు. ఆయన మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం. మా ప్రవర్తన వలన ప్రజలు బాధ పడడం లేదు. మీ ప్రవర్తన చూసి ప్రజలు సిగ్గుతో తలవంచుకొనే పరిస్థితి వస్తుంది. ఇది మీరు గుర్తు పెట్టుకోవాలి.

శ్రీ ఎస్.రాజేశ్వర్ రెడ్డి గారు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుంచి గెలవడం జరిగింది. ఆయన చాలా వరకు ప్రజలలో మంచి పేరు తెచ్చుకున్నారు. జిల్లాలో క్రీడా రంగానికి బాగా ప్రోత్సాహం ఇచ్చారు. అంతే కాకుండా జిల్లాలో క్రీడా సంఘాలకు అధ్యక్షులుగా ఎంపిక అయ్యారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తనకంటూ ఒక ప్రత్యేక శైలితో ముందుకు వెళ్లారు. ఆ విధంగా వారు నిరంతరం పని చేయడం జరిగింది. అంతే కాకుండా జిల్లా కేంద్రంలో పలు విద్యా, సాంస్కృతిక రంగాలలో అనేక విధాలుగా కృషి చేశారు. వారు ప్రజలతో చాలా సన్నిహితంగా ఉండి మంచి వ్యక్తిగా పేరు తెచ్చుకోవడం జరిగింది. అలాంటి వ్యక్తి

చనిపోవడం చాలా బాధ కలిగింది. ఆయన గత సమావేశంలో మన మధ్య ఉన్నారు, కానీ ఇపుడు మన మధ్య లేరు. ఏది ఏమైనా విధిని మనం కాదనలేం. ఆయన అకాల మరణం పట్ల మా ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు మా సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డిః నేను సంప్రదాయాలు చెప్పింది, ఒక వ్యక్తి మనలో చనిపోయినపుడు, ఎపుడైనా .......... (శ్రీ చంద్రబాబు నాయుడు గారిని ఉద్దేశించి) మీరు ఎన్ని సార్లు శాసన సభ్యులుగా ఉన్నారు? ఆరు సార్లు ఉన్నారు. ఎపుడైనా ఇటువంటి పరిస్థితి ఉందా? ఇదేనా సంప్రదాయం మనం పాటించేది? గౌరవాన్ని, సంప్రదాయాన్ని, ఒక వ్యక్తిని మనంత మనం మనలో ఒకరు చనిపోయినపుడు కించపరిచే విధంగా మాట్లాడడం మంచి పద్ధతా అని ఒకసారి ఆలోచన చేసుకోండి.

ఉ.10.40

శాసన సభ సమావేశాలు ఇంకా నాలుగు రోజులు జరుగుతాయి. నో కాన్ఫిడెన్స్ మోషన్ కోసం మీరెంత తాపత్రయపడుతున్నారో మేం కూడా సమాధానం చెప్పడానికి అంతే తాపత్రయంతో ఉన్నాం. దాని గురించి రేపటి నుంచి చూసుకుందాం. కానీ ఈ రోజు మన మధ్యలో ఉండి చనిపోయిన ఎన్.రాజేశ్వర్‌రెడ్డి గారి గౌరవార్థం వారి కుటుంబానికి మనం బాసటగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే నేను మాట్లాడాను తప్ప వేరే ఉద్దేశ్యం లేదు. సభా సంప్రదాయాలు పాటించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నది. ఆ బాధ్యత మీ లాంటి నాయకులకు (చంద్రబాబు నాయుడు గారినుద్దేశించి) ఇంకా ఎక్కువ ఉంది. అశోక గజపతిరాజు గారు కూడా ఉన్నారు. కొత్తగా ఎంపికైన సభ్యులు పొరపాట్లు చేస్తే వారికి మార్గం చూపించాల్సింది పోయి మీరే ముందుకు వచ్చి హౌస్‌ను డిస్టర్బ్ చేయండి, కండోలెన్స్ మోషన్‌ను డిస్టర్బ్ చేయమని చెప్పడం ఎంతవరకు సమంజసమనేది మీరు ఒక్కసారి ఆలోచన చేయాలి.

(అంతరాయం)

MR.SPEAKER: Leave it at that. సభ్యుడికి మనం గౌరవమిచ్చుకోవాలి. Let us not divert from that. Leave it at that.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, దీనికి ఒక బ్యాక్ గ్రౌండ్ ఉంది.

MR.SPEAKER: Let us respect the departed Member.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అందుకనే మేము గౌరవమివ్వాలనే అనుకున్నాం. ముఖ్యమంత్రి గారు మా మీద లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. మేమంతా ఎందుకు ఆందోళనతో ఉన్నామో మీరు అర్థం చేసుకోవాలి. గత అసెంబ్లీ సమావేశాల్లో జరిగిన విధానం ఆలోచిస్తే..... మీకంటే ముందు ముఖ్యమంత్రి గారికి

బాధ్యత ఎక్కువ ఉంది. ఒక ముఖ్యమంత్రి గారి మీద అవిశ్వాస తీర్మానం పెట్టినప్పుడు దానిని ప్రూవ్ చేసుకునే బాధ్యత వారిపైన ఉన్నది కానీ ఆ విధంగా చేయకుండా గత సమావేశంలో పారిపోయారు. అందువల్లనే ఇప్పుడు ఈ సమస్య వచ్చింది. గతంలో మీరు అవిశ్వాసం మీద ప్రూవ్ చేసుకుని ఉంటే ఈ సమస్య వచ్చేది కాదు.

MR.SPEAKER: Chandrababu Naidu garu, this is not an appropriate moment to discuss that. Please leave it. It is not appropriate.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మేం మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నది కనీసం అవిశ్వాస తీర్మానం నోటీసు చేరిందనే విషయం చెప్పమంటున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : దయచేసి మీరందరూ సభా సంప్రదాయాలను కాపాడండి. Please don't do that.

శ్రీ కె. చిరంజీవి (తిరుపతి)ః అధ్యక్షా, ఈ రోజు రాజేశ్వర్ రెడ్డి గారి మృతికి సంతాపం తెలిపేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఎవరు ఎంత సమర్థించుకున్నా సరే ఈ రోజున ఈ సభలో ఒక వ్యక్తి మొన్నటిదాకా మన మధ్యలో ఉండి అకాల మరణం చెందిన శాసన సభ్యుడికి సంతాపం తెలిపే ఈ సమయంలో ఈ రకమైనటువంటి సంఘటనలు, ఈ రకంగా ఒత్తిడులు తీసుకురావడమనేది మానవత్వం అనిపించుకోదు. వీటన్నింటికి అతీతంగా మనందరం ఉండాలి. చేసింది తప్పని తెలిసి సమర్థించుకోవడం అనేది సబబు కాదు. మీరు చెప్పినట్లుగా వీటన్నింటికీ అతీతంగా ఉండాలి. ఈ సంతాప తీర్మానం పూర్తయిన తర్వాత సభ్యులకు ఉన్న హక్కుల ప్రకారం ఏమైనా మాట్లాడటానికి ప్రతి సభ్యునికి అన్ని రకాల అర్హతలున్నాయి, హక్కులున్నాయి. దానిని ఎవరూ కాదనలేరు. సభలో జరిగిన తతంగం చూస్తుంటే బయటి ప్రజలు ఏమనుకుంటారనేది కూడా ఒక్కసారి ఆలోచించండి. బయటి ప్రజల్ని జడ్జీలుగా భావించి అడిగితే గనుక చాలా ఇబ్బందికరంగా ఉంటుంది.

అధ్యక్షా, ఈ సభలో ఉన్న అందరి సభ్యుల కంటే నాకు రాజేశ్వర్ రెడ్డితో ప్రత్యేకమైన అవినాభావ సంబంధమున్నదని తెలుపుతూ చాలా విచారంతో నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను. అతను రాజకీయాల్లోకి రావడానికి ముందు నా అభిమాని. అతని కుటుంబం యావత్తూ నన్ను అభిమానించేవారు. కేవలం నా మీద ఉన్న అభిమానంతో నేను రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత అతను కూడా రాజకీయాల్లోకి వచ్చి మహబూబ్‌నగర్ నుంచి పోటీ చేయడానికి టికెట్ కోసం ప్రయత్నం చేశాడు కానీ కొన్ని పరిస్థితుల దృష్ట్యా అతను టికెట్ పొందలేక పోయారు. అయినా అతను ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలిచారంటే అతని వ్యక్తిత్వం అపారమైనది, అమోఘమైనది. ప్రజాభిమానం నిండుగా పొందిన వ్యక్తి రాజేశ్వర్ రెడ్డి. అంతటి మంచి నాయకుణ్ణి పోగొట్టుకోవడ మనేది చాలా దురదృష్టకరం. అతని కుటుంబానికి నేను నా ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (నగరి) : సార్ పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మిస్టర్ స్పీకర్ : నో, ఇప్పటివరకు జరిగిన సంఘటనలు మర్చిపోదాం. దయచేసి గౌరవ సభ్యుడికి మనందరం గౌరవంగా సంతాపం తెలుపుకుందాం. కూర్చోండి మీరు. This is a moment for him to talk.

I will clarify you. Muddu Krishnama Naidu garu please come to my Chambers. Please co-operate. దయచేసి కూర్చోండి.

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్): అధ్యక్షా, మొన్నటి వరకూ ఈ సభలో సభ్యుడిగా ఉండి మనందరి మధ్యలో ఉండి పరమపదించారనే బాధతో మాట్లాడుతున్నాను. ఆయన ఒక రాజకీయ కుటుంబంలో పుట్టిన బిడ్డ. అన్నిటి కంటే మిక్కిలిగా ఎవరు తలుపు కొట్టినా వారి బాధల్ని, గాధల్ని పరిష్కరించాలని తపన పడ్డ బిడ్డ. ఆయన మొట్ట మొదటగా మహబూబ్‌నగర్‌లో బిజెపి పార్టీలో ఉండి దాదాపు 20, 25 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో ప్రజా ఉద్యమాల్లో, రాజకీయాల్లో ప్రజా సమస్యల పరష్కారంలో ముందున్న బిడ్డ రాజేశ్వర్ రెడ్డ గారు. వారు మహబూబ్ నగర్‌లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిచారంటేనే ఆయన ఎంత ప్రజాభిమానాన్ని చూరగొన్న బిడ్డ అనే విషయం అర్థం కావాలి. ఇప్పుడున్న ఈ పరిస్థితుల్లో కూడా వారు స్థానికంగా ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా ప్రయత్నించిన బిడ్డ, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉన్నటువంటి బిడ్డ. వారు మరణించడం అనేది అక్కడి ప్రజానీకానికి తీరని లోటు. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను.

శ్రీ గుండా మల్లేష్ (బెల్లంపల్లి): అధ్యక్షా, మొన్నటి వరకూ మన సహచరుడిగా రాష్ట్ర శాసన సభ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించినటువంటి రాజేశ్వర్‌రెడ్డి గారి అకాల మరణం శోచనీయమైనది. ఆయన మహబూబ్‌నగర్‌లో ఒక మంచి కార్యకర్తగా రాజకీయాల్లోకి వచ్చారు. ఇందాక రాజేందర్ గారు చెప్పినట్లు ఆయన సిద్ధాంత పరంగా ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి కి చెందిన వ్యక్తి అయినా ఆ పార్టీలో ఉంటే మనుగడ సాగదేమో రాజకీయంగా ఎదగలేమనే ఉద్దేశంతో పిఆర్‌పి పార్టీలోకి పోవాలని ఆయన ప్రయత్నం చేశారు. పాపం పిఆర్‌పి పార్టీలో ఆయనకు సీటు రానందున ఆయన ఇండిపెండెంట్‌గా ప్రజల మన్ననలను పొంది శాసన సభ్యునిగా వచ్చారు. ఆయన బాగా పని చేయాలనే అభిలాష కలిగిన వారు. ఆయన ప్రజా సమస్యలు పరిష్కారం కావాలని కోరుకున్నారు. అంతేగాక నేను మహబూబ్ నగర్‌లో తెలంగాణా ఉద్యమ కార్యక్రమంలో పాల్గొనాలని వెళితే ఆయన స్వయంగా వచ్చి నన్ను కలిశారు. వారు ప్రత్యేక తెలంగాణా ఎప్పుడు వస్తుంది, సమస్య ఎప్పుడు పరిష్కారమవుతుంది, ఈ సమస్యకు ఏ పరిష్కార మార్గం ఉన్నది, ఇది రావణ కాష్టంలా ఉన్నది, సకల జనుల సమ్మె లాంటి పరిస్థితులకు దారి తీస్తున్నది అంటూ ఎప్పుడూ తెలంగాణా పట్ల ఆవేదన చెందే వ్యక్తి. ఆయన మరణం బాధాకరమైనది. ఆయన మరణం పట్ల సిపిఐ పార్టీ తరపున ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలియచేస్తున్నాను.

جناب سید احمد پاشاہ قادری (Sri Syed Ahmed Pasha Quadri): جناب اسپیکر صاحب! ہمارے ہاؤز کے ایک رکن، راجیشور ریڈی صاحب کی موت پر میں مجلس اتحاد المسلمین پارٹی کی طرف سے اظہارِ افسوس کرتا ہوں، جو کہ ایک آزاد امیدوار کی حیثیت سے محبوب نگر سے منتخب ہوئے تھے۔ انہوں نے اپنی میعاد و مدت میں بہت سارے کام کئے، جن میں قابلِ ذکر کھیل کود اور sports کو فروغ دینے میں انہوں نے کافی دلچسپی لی۔ کھیل کود سے وابستہ نوجوانوں کا ان کا ایک خاص cadre تھا۔ ان کی موت پر میں ان کے افرادِ خاندان سے ہمدردی کا اظہار کرتا ہوں۔ شکریہ۔

ఉ.10.50

శ్రీ ఇ. లక్ష్మీనారాయణ (నిజామాబాద్ అర్బన్)ః అధ్యక్షా, సభ్యులు శ్రీ ఎం.రాజేశ్వర రెడ్డి గారు మొన్నటివరకు శాసన సభలో మనతోబాటు వున్నటువంటి వ్యక్తి. అలాంటి వ్యక్తి అర్థాంతరంగా ఈవిధంగా తనువు చాలించడమనేది మాకు తీవ్రమైనటువంటి ఆవేదన కలిగిస్తోంది. రాజేశ్వర్‌రెడ్డి గారు బెంగుళూరులో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన తరువాత, అప్పటికే 1991 లో తన తండ్రి గారైన ఎం.పి. సుబ్బారెడ్డి గారు భారతీయ జనతాపార్టీ నుండి పార్లమెంటుకు పోటీ చేసిన స్థితిలో, వారి ప్రోత్సాహంతో భారతీయ జనతాపార్టీలో జిల్లా కార్యదర్శిగానూ, జిల్లా పార్టీ అధ్యక్షుడిగానూ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగానూ, 1994 లో మహబూబ్‌నగర్ శాసన సభ నియోజకవర్గ అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ నుండి పోటీ చేశారు. వయస్సుల తారతమ్యం లేకుండా చిన్న పిల్లల నుండి మొదలుకుని, పెద్దవాళ్లతో కూడా ప్రేమతో అన్నా అని పిలిపించుకునే అభిమానాన్ని సంపాదించుకున్న వ్యక్తి. ఫోన్ కాల్ మీద ఎక్కడ ఏ సమస్యలున్నా అక్కడికి బయలుదేరి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే వ్యక్తిత్వం ఆయనది. ఆ విధంగా అమితమైనటువంటి అభిమానాన్ని తన క్షేత్రంలో, తన ప్రజల నుండి సంపాదించుకున్న వ్యక్తి. క్రీడాభిమానిగా, అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా, అదేవిధంగా జిల్లా ఒలింపిక్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేసి క్రీడల అభివృద్ధి కోసం కృషిచేసిన వ్యక్తి. అంతేగాక సాంస్కృతిక పిపాసి. అనేక సాంస్కృతిక కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలిచినటువంటి వ్యక్తి రాజేశ్వర్ రెడ్డి గారు. ఆ విధమైనటువంటి వ్యక్తిని ఇవాళ అర్థాంతరంగా ఆ భగవంతుడు తీసుకునిపోవడం బాధాకరం, ఆవేదనకరం. ఆయన లేని లోటును వారి కుటుంబ సభ్యులు తట్టుకునే విధంగా ఆ భగవంతుడు వారికి విశ్వాసాన్ని కలిగించాలని, ఆ నియోజకవర్గ ప్రజలు ఆ నాయకుడు లేని లోటును తట్టుకునే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి(మిర్యాలగూడ)ః అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు రాజేశ్వర్ రెడ్డి గారు గత సమావేశంలో మనతోబాటు కూర్చున్నటువంటి నాయకుడు, మధ్యలో చనిపోవడమనేది చాలా దురదృష్టకరం. ఆయన చనిపోయేనాటికి వారి వయస్సు చూసినట్లయితే, చనిపోయేటటువంటి వయస్సు కాదు. 60 సంవత్సరాల లోపే ఉంటాయనుకుంటాను. ఆయన వివిధ పార్టీల్లో పనిచేస్తూ చివరికి ఇండిపెండెంట్‌గా ఎన్నికై శాసన సభలోకి ప్రవేశించడం జరిగింది. ఆయన చనిపోవడం వల్ల ఆ నియోజకవర్గ ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతోంది. ఏదేమైనా వారికి నా ప్రగాఢమైన సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీమతి డి.కె.అరుణ (సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి)ః అధ్యక్షా, మహబూబ్ నగర్ శాసన సభ్యులు రాజేశ్వర్ రెడ్డి గారు నెల రోజుల క్రిందట ఆకస్మిక మరణానికి గురికావడం మాకందరికీ కూడా ఆశ్చర్యం, అలాగే ఆవేదన కలిగించింది. వారు ఎల్లప్పుడూ చురుకుగా వుంటూ, గత అసెంబ్లీ సమావేశాల్లో కూడా అందరితో కలిసిమెలిసి, అందర్నీ పలుకరిస్తూ ఎంతో ఆప్యాయతతో వున్నటువంటి రాజేశ్వర్ రెడ్డి గారు ఈ రోజు మన మధ్యన లేరని చెప్పడానికి మహబూబ్‌నగర్ జిల్లా వాసులమంతా నిజంగా చాలా బాధపడుతున్నాము. ఒక మంచి నాయకుడు, బిజెపిలో ఎంతోకాలంగా సేవలందించి, ప్రజా సమస్యలపైన ఎన్నో ఉద్యమాల్లో పాల్గొని రైతుల సమస్యలపట్లనైతేనేమి, అదే విధంగా ఎన్నో ప్రజా కార్యక్రమాలు తీసుకుని ప్రజల్లో ఎల్లప్పుడూ వుంటూ, అందరికీ ఒక మంచి నాయకుడుగా మహబూబ్‌నగర్ టౌన్లో గుర్తింపు పొందిన రాజేశ్వర్ రెడ్డి గారు 1994 ఎన్నికల్లో కూడా బిజెపి నుండి కంటెస్ట్ చేసినా, ఆ రోజున గెలవలేకపోవడం, తిరిగి 2009 ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీచేసి గెలిచి, శాసన సభ్యునిగా వున్న కొద్ది కాలంలోనే 5 సంవత్సరాలు కూడా పూర్తి చేసుకోకుండా మన మధ్యలో లేకుండా పోవడమనేది చాలా బాధగా వుంది. మంచి ఎమ్మెల్యేగానూ, పిలిస్తే పలికే నాయకుడిగా,

అన్నగా ఆ నియోజకవర్గంలో పేరుపొంది, ఎన్నో క్రీడా సంఘాల్లో యువకులకు ప్రోత్సాహాన్ని అందిస్తూ, ఎన్నో క్రీడా సంఘాలకు అధ్యక్షుడిగా వుంటూ, ఎన్నో కార్మిక సంఘాలకు అధ్యక్షుడిగా వుంటూ ఎప్పుడు ఎలాంటి సహాయం కావాలన్నా పిలిస్తే పలికే నాయకుడిగా వున్నటువంటి రాజేశ్వర్ రెడ్డి గారు ఈ రోజు మన మధ్యన లేకపోవడమనేది మహబూబ్ నగర్ జిల్లా, ముఖ్యంగా మహబూబ్‌నగర్ నియోజకవర్గం, పట్టణం ఒక మంచి నాయకుణ్ణి కోల్పోయిందని భావిస్తున్నాను. ఈ రోజు ఎంతో పెద్ద ఎత్తున నియోజకవర్గ ప్రజలందరూ కూడా.. అనేకసార్లు ఆ నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల కోసం గాని, డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ కోసంగాని తీవ్రంగా ప్రయత్నిస్తూ, ఆ కార్యక్రమాలు సాధించుకోవడం కోసం మా ద్వారా గాని, ముఖ్యమంత్రి గారికి గాని అనేకమైన రిప్రజెంటేషన్లు ఇస్తూ ఎప్పుడూ కలివిడిగా తిరిగే రాజేశ్వర్ రెడ్డి గారిని ఈ రోజు అర్థాంతరంగా భగవంతుడు అందరికీ దూరం చేయడమనేది నిజంగా చింతించాల్సినటువంటి సమయమిది.

నెల రోజుల క్రిందట, మరణానికి రెండు రోజుల ముందు కూడా మా అందరితో వారు చక్కగా మాట్లాడటం జరిగింది. అభివృద్ధి కార్యక్రమాల పట్ల గాని, దీపావళి పండుగకు ముందు గాని, రెండు రోజుల క్రిందట తన మనవరాలి బర్త్‌డే ఫంక్షన్లో కూడా పాల్గొని జిల్లా వ్యాప్తంగా ఎవ్వరూ ఊహించని విధంగా ఆకస్మిక మరణం చెందడమనేది మాకందరికీ ఆవేదన కలిగిస్తోంది. ఒక మంచి నాయకుడు ఈ రోజు మన మధ్యన లేడు. చురుగ్గా వుంటూ, అందరితో ఎంతో కలివిడిగా వుంటూ ఎంతో అభిమానం చూరగొన్నటువంటి రాజేశ్వర్ రెడ్డి గారు ఈ రోజు అకాల మరణం పొందడం, వారి సేవలు మధ్యలోనే ఆ నియోజకవర్గానికి దూరం కావడం మనందర్నీ బాధిస్తున్నటువంటి సందర్భంలో, వారి మృతికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారికి ఆ భగవంతుడు మనోధైర్యాన్నివ్వాలని కోరుకుంటూ అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

డా. జయప్రకాశ్ నారాయణ్ (కూకట్‌పల్లి)ః అధ్యక్షా, మన సహచర శాసన సభ్యులు రాజేశ్వర్ రెడ్డి గారు ఐదు పదుల వయస్సు కూడా నిండకుండానే చాలా చిన్న వయస్సులో అకాల మరణానికి గురికావడం మనందర్నీ దిగ్భ్రాంతికి గురిచేస్తున్నది. ఈ 12 వ శాసన సభలో అధ్యక్షా..

(13 వ శాసన సభ అని సభ్యులు కొందరు గుర్తుచేశారు)

13 వ శాసన సభలో.. అంటే 1956 నుండి 1957 వరకు వున్న కాలాన్ని శాసన సభ కాదని ఇందాకటి నుండి లెక్కేసుకుంటున్నాను. ఈ 13 వ శాసన సభలో అధ్యక్షా ఇద్దరు సభ్యులను మనం కోల్పోయాము. ఒక సభానాయకుణ్ణి మనం కోల్పోతే, ఇప్పుడు మరొక గౌరవ సభ్యుడిని అకాల మృత్యు రూపంలో మనం కోల్పోయాము. ఇవాళ పాతుకుపోయినటువంటి పార్టీల అండ లేకుండా, ఈ దేశంలో స్వతంత్రంగా ఒక అభ్యర్థి గెలవడమనేది చాలా అసాధారణమైన విషయం. అలా నెగ్గారంటేనే ప్రజల్లో ఆయనకున్నటువంటి ఆదరణ, వారికున్నటువంటి నాయకత్వ లక్షణాలు స్పష్టంగా అర్థమౌతున్నాయి. ఆయన మృతి ఈ సభకి, ఆయన కుటుంబానికి, వారి నియోజకవర్గంలో వారికి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు తీరని లోటు.

ఈ సందర్భంగా ఒక్క మాట నేను మీ ద్వారా సభకు మనవి చేయదల్చుకున్నాను. సమాజంలో ఈవేళ రాజకీయాలంటే చాలా చులకన భావము, చాలా ద్వేషము ప్రబలిపోతున్నాయి. కానీ పార్టీలకతీతంగా ఎంతమంది సభ్యులు ఎంత కష్టపడుతున్నారో, ఎంత సమయాన్ని ప్రజల కోసం ఎన్నో ఒత్తిడులను అధిగమించి

కొంత పనైనా చేయడం కోసం కష్టపడుతున్నారో ప్రజలకు తెలియదు. ఎందుచేతనంటే కదలని వ్యవస్థలో ప్రొద్దుటి నుండి సాయంత్రం దాకా శాసన సభ్యులు గాని, పార్లమెంటు సభ్యులుగాని పడే ఆ కష్టం సామాన్యులకు అర్థం కాదు. రాజకీయమంటే జుగుప్స పెంచుకుంటున్నారు. నేను ఒక పౌరుడిగా, ఒక అధికారిగా, పౌర సమాజ నాయకుడిగా, ఈవేళ ఇక్కడ సభ్యుడిగా వున్నాను. అత్యంత ఎక్కువ ఒత్తిడికి గురయ్యేటటువంటి వాళ్లు రాజకీయాల్లో వున్నటువంటి వాళ్లు, ఈ సభల్లో వున్నటువంటి వాళ్లు. ఈవేళ సభ్యుల మీద ఒత్తిడి తగ్గించేటటువంటి వ్యవస్థ నిర్మాణం చేయకపోతే, చిన్న పనికి కూడా పెద్ద కష్టపడే పరిస్థితి వున్నట్లయితే, అది ఏ పార్టీ అయినా కూడా.. అధికార పార్టీగాని, ప్రతిపక్ష పార్టీ అయినా తేడా లేదు. ప్రజా జీవనంలో వుండవలసిన వాళ్లు చాలా ఎక్కువ త్యాగాలు చేయవలసి వస్తుంది, తక్కువ ఫలితాలు వస్తాయి. ప్రజలకు తీవ్రమైన అశాంతి, రాజకీయం పట్ల అగౌరవం వుండటంవల్ల చాలామంది సమర్థులు, నిజాయతీపరులు రాజకీయాల నుండి పారిపోవడం జరుగుతుంది. అందుచేత అధ్యక్షా, ఈ సందర్భంగా రాజకీయాల్లో వుండి ఈ ద్వేషాన్ని, జుగుప్సని తొలగించి, నిరంతరం ప్రజల కోసం పోరాడుతున్న వారందర్నీ మనసారా అభినందిస్తూ, కోల్పోయినటువంటి రాజేశ్వర్‌రెడ్డి గారి మృతికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబం, వారి మిత్రులు తేరుకుంటారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ.11.00

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి)ః అధ్యక్షా, ఈ తీర్మానం మీద మాట్లాడటం అత్యంత బాధాకరం. నేను రాజకీయాల్లోకి రాకముందు నుంచి రాజేశ్వర్ రెడ్డి గారు నాకు మంచి స్నేహితుడు. రాజేశ్వర్ రెడ్డి గారు మహబూబ్ నగర్ హెడ్ క్వార్టర్‌లో ఉంటే, మేము వనపర్తి నుండి అక్కడికి వెళ్లినా లేక వారు వనపర్తికి వచ్చినా మేము కలుసుకునే వాళ్లం. వారి తండ్రి గారైన ఎన్.పి సుబ్బారెడ్డిగారి పేరు మీద వారు స్కూలును స్థాపించి ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఆ స్కూలును నడిపిన పరిస్థితులు ఉన్నాయి. జిల్లాలో ఏ మూలన ఏ విధమైన క్రీడా కార్యక్రమాలు జరిగినా వారు హాజరు కావడం గానీ, ప్రోత్సహించడం గానీ చేసేవారు. అదే విధంగా సాంస్కృతిక రంగాలలోనూ, పేద విద్యార్థులకు సహాయపడే విషయంలోనూ వారు ముందుండేవారు. అటువంటి రాజేశ్వర్ రెడ్డి గారి మృతి అత్యంత బాధాకరమైతే, ఆయన రాజకీయ వ్యవస్థలోనే క్రొత్త వరవడిని తీసుకువచ్చే ప్రయత్నం – స్వతంత్రునిగా వారు పోటీ చేసినప్పుడు మనం అర్థం చేసుకున్నాం. ఈ రెండు సంవత్సరాల కాలంలో జిల్లా కేంద్రంలో ప్రభుత్వ కార్యక్రమాలు జరిగినప్పుడు వారు తప్పనిసరిగా హాజరవుతూ.. మేమందరం కలిసి జిల్లా అభివృద్ధి గురించి ఆలోచన చేసే క్రమంలో ముందుకు పోయాం. అటువంటి గౌరవ సభ్యులు చనిపోవడం బాధాకరం. నాకు చాలా దిగ్భ్రాంతిని కలిగించింది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.. సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులు శ్రీ ఎన్.రాజేశ్వర్ రెడ్డి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ ఎన్.రాజేశ్వర్ రెడ్డి 1958వ సంవత్సరం సెప్టెంబర్, 10వ తేదిన శ్రీ ఎన్.పి సుబ్బారెడ్డి – సరోజమ్మలకు మహబూబ్ నగర్ జిల్లా పాలమూరులో జన్మించారు. శ్రీ ఎన్.రాజేశ్వర్ రెడ్డి 1975-80 మధ్య కాలంలో బెంగుళూరు యూనివర్శిటీ నుండి మెకానికల్ ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసి, 1991వ సంవత్సరంలో భారతీయ జనతా పార్టీలో చేరి ఆ జిల్లా కార్యదర్శిగా పని చేశారు. వీరు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృ షి చేశారు. మహబూబ్ నగర్ పురపాలక సంఘంలో కౌన్సిలర్‌గా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన శ్రీ ఎన్.రాజేశ్వర్ రెడ్డి అంచెలంచెలుగా ప్రజా సేవలో ఎదుగుతూ.. 2009వ సంవత్సరంలో స్వతంత్ర్య అభ్యర్థిగా

మహబూబ్ నగర్ నియోజక వర్గం నుండి పోటి చేసి శాసన సభ్యుడిగా గెలుపొందారు. నిత్యం ప్రజా సమస్యల కోసం తపించి ప్రజా సంబంధాలే ఆయుధంగా ఒక్కొక్క మెట్టు ఎదిగిన ప్రజా నాయకుడు శ్రీ ఎన్.రాజశ్వర్ రెడ్డి. శ్రీ ఎన్.రాజేశ్వర్ రెడ్డి 2010–11వ సంవత్సర కాలంలో ప్రభుత్వ హామీల సమితిలో సభ్యునిగా క్రియాశీలక పాత్రను పోషించారు. శ్రీ ఎన్.రాజేశ్వర్ రెడ్డి పేద ప్రజల అభ్యున్నతికి మహబూబ్ నగర్ నియోజక వర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. వీరు 2011వ సంవత్సరం అక్టోబర్ 30వ తేదిన మరణించారు. వారి అత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కొద్దిసేపు మౌనం పాటిద్దాం.

(ఈ సందర్భంలో శ్రీ ఎన్.రాజేశ్వర్ రెడ్డి మృతి పట్ల కొన్ని నిమిషాల పాటు సభ మౌనం పాటించింది)

MR. SPEAKER: Now, the House is adjourned to meet again at 9-00 a.m tomorrow.

**(The House then adjourned at 11-04 AM to meet again at 9-00 AM on Friday, the 2nd of December 2011)**